

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

శుక్రవారం 1 ఆగస్టు 2025 పేజీలు : 10



# ప్రాథమిక పాఠశాలల నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి

తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అత్యంత వెనుకబడిన మఖ్తల్ నియోజకవర్గంలో విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పశు సంవర్ధక మత్స్యశాఖ మరియు యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ విస్తరిస్తున్న నేపథ్యంలో మున్సిపాలిటీలోని బాబు జగ్జీవన్ రామ్,బీసీ కాలనీలలో నివసించే కుటుంబాల పిల్లలు చదువుకోవడానికి రెండు కిలోమీటర్లు నుంచి పట్టణానికి రావాల్సి ఉంటుందని ఈ విషయం మంత్రి వాకిలి శ్రీహరి దృష్టికి తీసుకు వెళ్లడంతో మంత్రి సానుకూలంగా స్పందించి నూతన భవనాలను మంజూరు చేయడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి

యునైటెడ్ పూలే ఫ్రంట్ సమన్వయకర్త విజయేందర్ సాగర్

బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కొరకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ




# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు



జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో అదన కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో వర్షాల కారణంగా ప్రజలకు సమస్యలు తలెత్తే పెద్దపెద్ద నాళాలు డ్రైనేజీలు గుర్తించాలని, వాటిని బాగు చేయించేందుకు ప్రణాళికలతో నివేదిక పంపాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా జనావాసాలకు ఇబ్బందులు కలిగించే పెద్ద పెద్ద డ్రైనేజీలకు సంబంధించిన జాబితా సిద్ధం చేసి బాగు చేయించే ప్రణాళికలు చేయాలన్నారు. ఆగస్టు నెలలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అన్ని మున్సిపాలిటీలలో ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వనపర్తి మున్సిపాలిటీలో మూడు ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాల విషయంలో ఎప్పటికప్పుడు అత్యవసర సమయాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీలలో ఏవైనా రోడ్లు దెబ్బతిని ప్రమాదకరంగా ఉంటే ఆయా గుంతలను వేగంగా పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

# భాషా సాంస్కృతిక సలహాదారుల కమిటీ సభ్యుడిగా ముచ్చర్ల దినకర్ రావు

-హర్షం వ్యక్తం చేసిన కవులు-కళాకారులు



**నాగర్ కర్నూల్ (టౌన్) 31 జులై ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సలహాదారుల కమిటీ సభ్యులుగా నాగర్ కర్నూల్ జిల్లా వాసి సీనియర్ పాత్రికేయుడు వెన్నెల, కంజీర సాహిత్య అకాడమీ అధ్యక్షులు,నంది అవార్డు గ్రహీత ముచ్చర్ల దినకర్ రావుకు భాషా సంస్కృతిక శాఖ సలహాదారు కమిటీ సభ్యులుగా చోటు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ రాష్ట్రంలో సామాజిక దురాచారాలు,చెడు అంశాలపై చర్చించడానికి, సంస్కృతి,కళ మరియు సాహిత్యం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా వాటిని ఎదుర్కోవడానికి ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందించడానికి కమిటీ చైర్మన్ కోదండరామ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు పనిచేయనున్నారు .ప్రభుత్వం ఇరవై మంది పండితులు,ప్రముఖ కళాకారులు మరియు సాహిత్య ప్రముఖులతో ఒక సలహా కమిటీని ఏర్పాటు చేసింది.అందులో భాగంగానే నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన ముచ్చర్ల దినకర్ రావు కు చోటు కల్పించడంపై జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ముచ్చర్ల దినకర్ మీడియా అక్రిడిటేషన్ జిల్లా కమిటి సభ్యులుగా,1997 నుండి నాగర్ కర్నూల్ పట్టణంలో ఆంధ్రభూమి, సమస్తే తెలంగాణతో పాటు పలు పత్రికల్లో పనిచేస్తూనే స్థానిక చరిత్ర,సంస్కృతి తెలంగాణ సంప్రదాయాలను వర్తమాన సమాజానికి అందించే ప్రయత్నంలో మొట్ట మొదటి సారి కవితాకళానిధి కపిలవాయి లింగమూర్తి జీవనచిత్రం రూపొందించి 03 మే 2012న, హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆవిష్కరించారు.ఈ డాక్యుమెంటరికి 2011 సంవత్సరానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉత్తమ ద్వితీయ నంది అవార్డు దక్కింది. 2018లో పెబ్బేరు వాస్తవ్యులైన డా.శ్రీ నారాయణ రెడ్డి సమకాలీకులు డా.వల్లపురెడ్డి బుచ్చారెడ్డి పై సంపద్వంతమైన తెలుగు భాషా సాహిత్యాన్ని తెలియచెప్పేందుకు డాక్యుమెంటరి రూపొందించి సాహితి రంగంలో వారి కృషిని భవిష్యత్ తరాల కోసం భద్రపరిచారు,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 100 సంవత్సరాల చరిత్రను భవిషత్తు తరానికి తెలపడం కోసం జిల్లా వ్యాప్తంగా వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి పాలమూరు దర్శనం పేరిట వీడియో డాక్యుమెంటరీ రూపొందించారు. వెన్నెల సాహిత్య అకాడమి,తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో వరుసగా దాదాపు 14 పుస్తకాలు ప్రచురించి, 3 డాక్యుమెంటరీలతో పాటు అడియో క్యాసెట్ రూపొందించి,వివిధ అంశాలపై అనుభవం కలిగిన నాగర్ కర్నూల్ జిల్లా వాసి అయిన ముచ్చర్ల దినకర్ రావు కు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా సంస్కృతి శాఖ సలహాదారుల కమిటీ సభ్యుడిగా చోటు కల్పించడంతో నాగర్ కర్నూల్ జిల్లా కవులు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరాలి



-లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్ రావు



**-నాగర్ కర్నూల్ : జులై 31 ప్రజా జ్యోతి** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ గారి ఆదేశాల మేరకు గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో యాంటీ ర్యాగింగ్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మధుసూదన్ రావ్ హాజరై మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది ముఖ్యంగా పాఠశాల చదువు పూర్తి అయిన తర్వాత ఇంటర్,ఇంజనీరింగ్ కళా శాలలో మరియు మెడికల్ కాలేజీలలో ఎక్కువగా కనిపిస్తుంది,ర్యాగింగ్ వల్ల విద్యార్థులు మానసిక క్షోభకు గురై బాధపడుతుంటారని,ప్రతి కాలేజీలో ర్యాగింగ్ గురించి ఒక కమిటీ ఏర్పాటు చేయబడి ఉంటుంది ఎవరైనా ఎప్పుడైనా కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని,లేదా 100 కు ఫోన్ చేసి సమస్యలు చెప్పవచ్చని అన్నారు.ఇంటర్మీడియట్ అనేది మన భవిష్యత్తును నిర్దేశిస్తుంది మనం డాక్టర్ కావాలన్నా ,లాయర్ కావాలన్నా,ఇంజనీర్ కావాలన్నా ఇంటర్ పై ఆధారపడి ఉంటుందని రెండు సంవత్సరాలు కష్టపడి చదివినట్లయితే మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ర్యాగింగ్ చేస్తే విద్యార్థులను సస్పెండ్ చేయడం జరుగుతుందని కఠినమైన శిక్ష ఉంటుందన్నారు. ఇష్టంతో కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులు ఎంతో శ్రమ కూర్చి మిమ్మల్ని కళాశాలకు పంపిస్తున్నారని ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు డ్రస్సులు మౌలిక సౌకర్యాలు కల్పిస్తుందని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ రవికుమార్, న్యాయవాదులు రామచందర్,పవన శేష సాయి,విద్యార్థులు ఉపాధ్యాయులు సంస్థ ఉద్యోగులు ఎం.కేశవరెడ్డి ఎన్.రాజు పాల్గొన్నారు.

## హైమాస్ట్ లైట్లను, సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎస్పీ



**వనపర్తి ప్రతినిధి, జులై 31 (ప్రజా జ్యోతి):** వనపర్తి పట్టణ శివారు పెబ్బేర్ రోడ్డు మెడికల్ కాలేజ్, వే సైడ్ మార్కెట్ కూడలిలో నూతనంగా ఏర్పాటు చేసిన హైమస్ట్ లైట్లు, సీసీ కెమెరాలను గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ శివారులోని ఈ కూడలిలో హైమస్ట్ లైట్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా మెడికల్ కళాశాల విద్యార్థుల తోపాటు పట్టణ వాసులకు సైతం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద నిఘా నేత్రాలతో సమానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, పిసిసి సభ్యులు తైలం శంకర్ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి మండల అధ్యక్షులు రవికిరణ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిక్కిన చిరుత

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని నార్సింగి ప్రాంతాల్లో సంచరిస్తూ.. స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్న చిరుత ఎట్టకేలకు ఫారెస్ట్ అధికారుల చెతుకు చిక్కింది. గత కొన్ని రోజులగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఫారెస్ట్ ట్రెక్ పార్కులో సంచరిస్తున్న ఒక చిరుత పులి. గత గురువారం స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ఒక అధికారి కంటప డింది. దీంతో భాయందోళనకు గురైన సదురు అధికారులు ఉన్నాధికారులకు సమాచారం అందించారు. దీంతో రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు గత వారం రోజులుగా చిరుత ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చిరుత సంచరిస్తున్న ప్రాంతాల్లో బోన్‌లను ఏర్పాటు చేసి దాన్ని పట్టుకునేందుకు చర్యలను ముమ్మరం చేశారు. అనుకున్న ప్రకారం ఎట్టకేలక్ బయటకు వచ్చిన చిరుత ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన బోన్‌లో చిక్కుకుంది. దీంతో అధికారులు అందరూ ఊపిరిపీల్చుకున్నారు. చిరుత పులిని బోన్‌లో అలానే తీసుకెళ్లి జూ పార్క్‌లో వదిలేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## 13 ఏళ్ల బాలికతో 40 ఏళ్ల వ్యక్తికి పెళ్లి మ్యారేజీని ఆపిన అధికారులు

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా నందిగామలో దారుణం చోటు చేసుకుంది. పేదరికం కారణంగా 13 ఏళ్ల బాలికకు ఆమె తల్లి 40 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి బలవంతంగా పెళ్లి చేసింది. అయితే చదువుకోవాలనే ఆశతో ఆ బాలిక ధైర్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఆశ్రయించింది. పోలీసులు వెంటనే స్పందించి బాలిక తల్లి, వరుడు, మధ్యవర్తి, పూజారిపై బాల్య వివాహాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రస్తుతం బాలికను రెస్క్యూ హోమ్‌కు తరలించారు.ఆటపాటలతో, అల్లరితో గడిచిపోవాల్సిన వయసు. పుస్తకాల ప్రపంచంలో విహరిస్తూ.. ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కనాల్సిన సమయం. కానీ పేదరికం ఆ పసి జీవితాన్ని నరక కూపంలోకి నెట్టేసింది. ఒక తల్లి తన పేదరికాన్ని గెలిపించుకోవాలని.. 13 ఏళ్ల కూతురి కలను చెరిపేసి 40 ఏళ్ల వ్యక్తికి ఇచ్చి పెళ్లి చేసింది.

# ప్రాథమిక పాఠశాలల నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి

**విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది: మంత్రి వాకిటి శ్రీహరి**



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 31 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అత్యంత వెనుకబడిన మఖ్తల్ నియోజకవర్గంలో విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్యశాఖ మరియు యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ విస్తరిస్తున్న నేపథ్యంలో మున్సిపాలిటీలోని బాబు జగ్జీవన్ రామ్,బీసీ కాలనీలలో నివసించే కుటుంబాల పిల్లలు చదువుకోవడానికి రెండు కిలోమీటర్లు నుంచి పట్టణానికి రావాల్సి ఉంటుందని ఈ విషయం మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకు వెళ్లడంతో మంత్రి సానుకూలంగా స్పందించి నూతన భవనాలను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్,బీసీ కాలనీలలో నూతన ప్రాథమిక పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. పాఠశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జ్యోతిరావ్ పూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రాథమిక పాఠశాల భవనాలను ప్రారంభించిన అనంతరం మంత్రి పాఠశాలల చిన్నారి విద్యార్థులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి పాలమూరు జిల్లాలో అత్యంత వెనుకబడిన మఖ్తల్ నియోజకవర్గం విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతోనే రెండు వందల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు భూ సేకరణ జరిగిందని త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీద శంకుస్థాపన చేయనున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల ప్రభుత్వ పాఠశాల్లో మధ్యాహ్న భోజనం వ్యవస్థ కుంటుపడి పోయిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజన,ఉచిత పుస్తకాలను పాఠశాల్లో ఫర్నిచర్ ఏకరుప దుస్తులను విద్యా అకాడెమీ ఇయర్ ప్రారంభంలోనే విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్,జిల్లా విద్యాశాఖ గోవిందా రాజులు,ఎంఈఓ అనిల్ గౌడ్,ఎమ్మార్వో సతీష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్. రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు కాలనీల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాల ధ్వంసానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సై కు వినతి పత్రం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూలై 31 (ప్రజా జ్యోతి):** నారాయణపేట పట్టణంలో గణేష్ విగ్రహాలను తయారు చేస్తున్న చోటే కొందరు హిందూధర్మ విద్వేషులు ధ్వంసం చేయడం జరిగింది. గణేష్ ఉత్సవాలు సమీపిస్తున్న సమయంలో మతకలాలు సృష్టించడం కోసం హిందూ ధర్మంపై ద్వేషంతో గణేష్ విగ్రహాలపై రాళ్లు విసరడం,విగ్రహాలను ధ్వంసం చేయడం ప్రతి సంవత్సరం జరుగుతుంది. గత సంవత్సరం మఖ్తల్ లో ఈ సంవత్సరం నారాయణపేటలో జరిగింది కావున దయచేసి అట్టి విద్రోహులను చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మఖ్తల్ ఎస్సై రేవతికి విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్, పట్టణ గౌరవ అధ్యక్షులు తోక హనుమంతు,కార్యదర్శి మల్లికార్జున్, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సహ సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజాక్ రాహుల్, మూర్తి, రామాంజనేయులు, నాగరాజు, రాము, అక్షయ్, శివ, పరశు రాం, తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ మండల బి. ఆర్. ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



**ధన్వాడ జూలై 31 (ప్రజా జ్యోతి):** ధన్వాడ మండల పరిధిలోనీ శ్రీ రాఘవేంద్ర పంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం. జరిగింది ఈ సమావేశం లో మాజీ. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బి. ఆర్. ఎస్. పార్టీ 10 సంవత్సరాలు పాలించిన. నేను ఎటువంటి అవినీతి చేయలేదని ప్రజల కోసం పని చేసానని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పటించుకోవడం లేదని అన్నారు. అలాగే జరగబోయే సర్పంచ్, జెడ్. పి. టీ. సి, ఎమ్. పి. టీ. సి, ఎంపీపీ ఎలక్షన్ లో మన పార్టీ కార్యకర్తలే గెలుస్తారు. అన్నాడు. ఈ విస్తృత స్థాయి సమావేశనికి మండలం లోని అని గ్రామాల కార్యకర్తలు, యువనాయకులు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు కలెక్టర్

**›అధికారులను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ బి, యం.సంతోష్ కుమార్**
**›విద్యార్థులు రోడ్డెక్కిన విషయం తెలుసుకున్న కలెక్టర్**
**›హాస్టల్ ను సందర్శించి అక్కడ ఉన్నటువంటి పరిస్థితులు తెలుసుకున్న కలెక్టర్**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 31:** విద్యార్థులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు అంటున్న గద్వాల జిల్లా కలెక్టర్ బి,ఎం,సంతోష్ కుమార్ అలంపూర్ చౌరస్తాలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ విద్యార్థులు హాస్టల్లో సరైనటువంటి వసతులు లేకపోవడంతో బుధవారం విద్యార్థులంతా రోడ్డు ఎక్కడం జరిగింది.అట్టి విషయము తెలుసుకున్న జిల్లా కలెక్టర్ గురువారం ఉండవల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతులపై రోడ్డెక్కి ఆందోళనకు దిగిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ పాఠశాలను స్వయంగా సందర్శించి, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను విని,పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు అధికారులను ఆదేశించారు. విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి ఆ సమస్యకు కారణమైన ఇద్దరు అధికారులను గురుకుల పాఠశాల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు చేశారు.ఇలాగే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఇదే పరిస్థితి మిగతా వాళ్లకు కఠినమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ వార్నింగ్ ఇవ్వడం జరిగింది.


# ధన్వాడ మండల బి. ఆర్. ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



**ధన్వాడ జూలై 31 (ప్రజా జ్యోతి):** ధన్వాడ మండల పరిధిలోనీ శ్రీ రాఘవేంద్ర పంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం. జరిగింది ఈ సమావేశం లో మాజీ. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బి. ఆర్. ఎస్. పార్టీ 10 సంవత్సరాలు పాలించిన. నేను ఎటువంటి అవినీతి చేయలేదని ప్రజల కోసం పని చేసానని కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పటించుకోవడం లేదని అన్నారు. అలాగే జరగబోయే సర్పంచ్, జెడ్. పి. టీ. సి, ఎమ్. పి. టీ. సి, ఎంపీపీ ఎలక్షన్ లో మన పార్టీ కార్యకర్తలే గెలుస్తారు. అన్నాడు. ఈ విస్తృత స్థాయి సమావేశనికి మండలం లోని అని గ్రామాల కార్యకర్తలు, యువనాయకులు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శవంతం

- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం..!
- రేషన్ కార్డు లేని ప్రజల కలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం
- ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడతా..
- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జూలై 31 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శవంతంగా నిలుస్తుందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డు లబ్ధిదారులు కల కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గంలోని గోపాల్పేట, ఏదుల, రేవల్లి మండలాలకు సంబంధించిన తెల్ల రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గోపాల్పేట మండలం పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ కలలు, ఆశయాలను నెరవేర్చుతారనే నమ్మకంతో గత పాలకులకు ప్రజలు ఓట్లు వేసి అవకాశం ఇస్తే పది సంవత్సరాల్లో వాళ్లే లబ్ది పొందారు తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. 10 సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డులు లేక పెళ్లి అయిన వారి పేర్లు, పిల్లల పేర్లు రేషన్ కార్డుల్లో చేర్పించకపోవడంతో లబ్ధిదారులు చాలా నష్టపోవడం జరిగిందని అన్నారు. గత పాలకులు వాళ్లకు లాభం ఉన్న పనులు మాత్రమే చేశారని ప్రజలకు లాభం చేకూర్చే ఏ ఒక్క పని చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో మహిళల ద్వారా ఉచితంగా 200 కోట్ల ప్రయాణాలు జరిగాయని, ఇందుకు ఆర్టీసీ కి రూ. 6630 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ రెండు పథకాల్లో కొంత సాంకేతిక సమస్య వల్ల కొంతమంది లబ్ది చేకూరడం లేదని త్వరలోనే సమస్యను పరిష్కరించి అర్హులందరికీ లబ్ది చేకూరుస్తామన్నారు. ఇందిరమ్మ పథకం పార్టీలకతీతంగా పారదర్శకంగా అర్హులైన వారికి మాత్రమే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ళు మంజూరు చేసి ఒక్కో ఇంటికి రూ. 5.00 లక్షలు లబ్దిదారుల ఖాతాల్లో జమచేయడం జరుగుతుందన్నారు. ఇల్లు లేనివారికి రెండవ దఫా మళ్ళీ ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మహిళలకు 360 కోట్లు వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగింది. రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న రైతుల రుణాలను రైతు రుణమాఫీ ద్వారా రాష్ట్రంలోని 26 లక్షల రైతుల రుణాలు మాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. నిరుద్యోగ యువతకు 65 వేల ఉద్యోగాలు, ప్రైవేట్ రంగంలో లక్ష ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఒక పండగ వాతావరణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. వనపర్తి జిల్లాలో 37,962 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యం ఉండాలని ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసి ఆర్డినెన్స్ చేయడంజరిగిందన్నారు. కులగనన చేసి బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఆర్డినెన్స్ పాస్ చేసి గవర్నర్ కు పంపడం జరిగిందన్నారు. అదేవిధంగా బి.సి రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం అడ్డంకులు సృష్టించి ఆమోదం తెల్పడం లేదన్నారు. దీనికొరకు త్వరలో ఢిల్లీ వెళ్ళి కేంద్ర మంత్రులతో మాట్లాడి ఇప్పిస్తామని ఒప్పుకుంటే జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేస్తామని చెప్పారు. ధరణిని అడ్డం పెట్టుకొని గత పాలకులు భూ కబ్జాలకు పాల్పడ్డారని, భూభారతి చట్టం ద్వారా వాటినీ తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. తనకు సంపాదన పై ఆసక్తి లేదని, కొండలు తవ్వుకొని, భూములు కబ్జా చేసుకొని సంపాదించుకోవాలనే దురాలోచన అసలే లేదని తాను ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం, ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానని తెలియజేశారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు రానివారు ఉంటే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల కొత్త రేషన్ కార్డుల కల ప్రభుత్వం నెరవేర్చిందని, కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న పాత రేషన్ కార్డులలో కొత్తగా వచ్చిన వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి ఆధునీకరించడం జరిగిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డు ఉన్నవారికి ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాలకు కలిపి 3500 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అందులో 300 కొత్త రేషన్ కార్డులు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, తాహసిల్దార్లు పాండు, లక్ష్మీ, మల్లికార్జున్, సింగిల్ విండో చైర్మన్ రఘు, మాజీ ఎంపీపీ సత్యశీల రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

- సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు
- ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి
- సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలను అభినందించి సన్మానించిన ఎస్పీ



**వనపర్తి ప్రతినిధి, జూలై 31 (ప్రజా జ్యోతి):** నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వీపనగండ్ల మండలం పులగర్ చెర్ల గ్రామంలో గ్రామ రైతు సంఘం మహిళా సంఘాల సహకారంతో ప్రధాన చౌరస్తాల్లో ఏర్పాటు చేసిన 10 అధునాతన సీసీ కెమెరాలను మహిళా సమాఖ్య భవనంలో సీసీ కెమెరాలను వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, గ్రామ రైతు కమిటీ మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పోలీసుల సహకారంతో పుల్గర్ చర్ల గ్రామంలోనే కాకుండా వీపనగండ్ల మండలంలో మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరముంటుందని తెలిపారు. జిల్లాలో నేరాలు నిర్మూలించడానికి, ఎలాంటి అల్లర్లు జరిగిన సీసీ కెమెరాల ద్వారా గుర్తించి నిందితులను అరెస్టు చేయడం జరుగుతుందని పులగర్ చెర్ల నుండి వనపర్తి కమాండ్ కంట్రోల్ నుండి వీక్షించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో అధునాతన సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను ఎస్పీ అభినందించి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. వీరిని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తమ తమ నివాస ప్రదేశాల్లో అర్ధరాత్రి వేళల్లో ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. తెల్లవారుజామున ఇండ్ల ముందు వాకిలి శుభ్రం చేసేటప్పుడు, రోడ్లపై వాకింగ్ చేసే సమయాల్లో బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు. దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు పోలీసు వారికి ఉపయోగపడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వీపనగండ్ల ఎస్సై, రాణి, సీసీఎస్ ఎస్సై, మంజునాథ్ రెడ్డి, గ్రామ రైతు కమిటీ సంఘం, మహిళా సంఘం నాయకులు, మహిళలు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం రిజర్వాయర్ లో బోట్ నడిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్ జూలై 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్ లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం బోట్ నడిపారు. బ్రహ్మగిరి (ఈగలపెంట)వద్ద మినీ లాంచీని పరిశీలించారు. బ్రహ్మగిరి నుంచి అక్కలమహాదేవి వరకు పర్యాటకులకు వెంటనే బోట్ సౌకర్యం అందుబాటులోకి తేవాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. ఒక బోటుకు అదనంగా మరో బోటును అందుబాటులోకి తీసుకురావాలని, ఒక డ్రైవర్ ను స్పేర్ లో ఉంచాలని సూచించారు



# కూల్చివేసిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని ప్రభుత్వం పునర్నిర్మించాలి

**జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీనియర్ నాయకులు, వనపర్తి కోఆర్డినేటర్ - ముకుంద నాయుడు**




పెబ్బేరు ప్రజా జ్యోతి జూలై 31: బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో రెవెన్యూ అధికారులు కూల్చివేసిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని ప్రభుత్వం పునర్నిర్మించాలి, ఆలయానికి ఇంకా స్థలం కూడా ఇస్తే బాగుంటుంది అని జనసేన పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీనియర్ నాయకులు వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జి నేమూరి శంకర్ గౌడ్ గారు రాష్ట్ర ముఖ్య నాయకులతో కలిసి జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు కూల్చి వేసిన అమ్మవారి ఆలయాన్ని సందర్శించారని తెలిపారు. కచ్చితంగా నిర్మాణం జరిగే వరకు తెలంగాణ జనసేన నాయకత్వం పోరాడుతుందని అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం కోసం హిందూ సంఘాల నాయకులు, హిందువులు కదిలి రావాలని మన దేశం భిన్నత్వంలో ఏకత్వం అంటారు అందరూ సమానం అంటారు కానీ దేశంలోని హిందువుల మీద హిందూ ఆలయాల మీద దాడులు జరుగుతున్నాయని, మనుషులు అందరూ ఈ సృష్టిలో సమానమని అన్ని మతాల వారిని గౌరవించుకోవాలని చెప్పిన హిందూ మతంపై సనాతన ధర్మం పరిరక్షణ గురించి పార్టీ మాట్లాడితే దీనిపై మత రాజకీయం అంటూ మూరు?లు పిచ్చి వాదనలు కూడా చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితం నుండి పూజలు అందుకుంటున్న అమ్మవారి ఆలయాన్ని నిర్లక్షంగా కూల్చివేయడం, అమ్మవారి విగ్రహాన్ని ఎవరికీ కనిపించకుండా దాచిపెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**:రాష్ట్ర పశు సంవర్ధక,క్రీడలు,యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



**గద్వాల జూలై31(ప్రజా జ్యోతి ప్రతినిధి):** కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకెళు _న్నదని రాష్ట్ర పశు సంవర్ధక,క్రీడలు, యువజన సర్వీసులు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.గురువారం అలంపూర్ చౌరస్తా లోని ఫంక్షన్ హాల్ నందు ఇందిరా మహిళా శక్తి,రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్,అలంపూర్ శాసన సభ్యులు విజయుడుతో కలిసి పాల్గొని,జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు.గతంలో ఏడాదికి ఒకసారి కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తే, ఇప్పుడు మూడు నెలలకు ఇస్తున్నామని ఆయన చెప్పారు.ప్రభుత్వం 2600 మహిళా సంఘాలకు వడ్డీ లేని రూ.3.15 కోట్ల రుణాలను అందించిందని వెల్లడించారు.తాము నియోజకవర్గానికి 3, 500 ఇందిరమ్మ ఇండ్లను రూ.175 కోట్లతో పార్టీలకతీతంగా, అవినీతికి తావు లేకుండా నిర్మించి ఇస్తున్నామన్నారు.గృహ అవసరాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పెట్రోల్ బంకులు,1000 బస్సులకు యజమానులుగా చేసి మహిళలను నెలకు 59 వేల రూపాయల ఆదాయం కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.భవిష్యత్ తరాల కోసం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు అందజేస్తున్నామని తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని దేశంలోనే ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.ఇంకా అనేక మంది మహిళలు సంఘాల్లో సభ్యులుగా చేరి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా ముందుకు సాగాలని వారికి పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలలోనే ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో అవసరం మేరకు అన్ని వర్గాల వారికి కమ్యూనిటీ హాల్స్ ఏర్పాటు చేస్తున్నామని, పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,మహిళల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బలమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వడ్డీ లేని రుణాలు,ఉపాధి అవకాశాలు,యూనిఫామ్ తయారీ,వడ్ల కొనుగోలు కేంద్రాల వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రూ.3 కోట్ల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్, పెట్రోల్ బంకులు,మహిళలకు బస్సులకు యజమానులుగా చేసి ఆదాయం సమకూర్చడం జరుగుతుందన్నారు.అలంపూర్ నియోజకవర్గానికి 3 కొత్త రేషన్ కార్డులు మంజూరు,19 వేల పేర్లను కొత్తగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా అందిస్తున్న ఉచిత సన్న బియ్యాన్ని బాధ్యతగా వినియోగించుకోవాలని ప్రజలను కోరారు.ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజల ప్రయోజనానికి అందుబాటులోకి వచ్చాయని చెప్పారు.మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం అలంపూర్ నియోజకవర్గంలోని 2041 మహిళా సంఘాల సభ్యులకు 30.58 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును,2600 సంఘాలకు 3.15 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కును అందజేశారు. మృతి చెందిన 23 మంది మహిళా సంఘాల సభ్యుల కుటుంబాలకు 13.89 లక్షల బీమా చెక్కులను,కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఉత్తర్వులను అందజేశారు.తదనంతరం జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా గొర్రెలకు నీలినాలుక వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ శాసనసభ్యులు విజయుడు,అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,ఆర్డీవో అలివేలు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడప్ప,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి, సంబంధిత శాఖల అధికారులు,మహిళా సంఘాల సభ్యులు,మహిళలు,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్న సంపత్ కుమార్ మహాలక్ష్మి

**శ్రావణమాసం సందర్భంగా రైతులంతా సస్యశ్యామలంతో ఉండాలని ప్రత్యేక పూజ సంపత్ కుమార్**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూలై 31:** జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్న అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సతీమణి మహాలక్ష్మి, శ్రావణమాసం శుభ సందర్భంగా అలంపూర్ నియోజక వర్గ రైతులు పాడి పంటలతో అభివృద్ధి చెందాలని,ఈ ప్రాంతం అంతా సస్యశ్యామలం అవ్వాలని బాల బ్రహ్మేశ్వర స్వామి,జోగులాంబ సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపి ఆశీర్వదము పొందటం జరిగింది.

# మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు..



**దేవరకద్ర జూలై 31 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో 9వ వార్షికోత్సవం సందర్భంగా గురువారము మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబును అలాగే సీత నాయక్ ను ఆర్యవైశ్యసంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. తదుపరి వారు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య కన్నయ్య సత్యం ఆనందు సాయిబాబా కృష్ణమూర్తి దశరథ కృష్ణయ్య హరికాంత్ నరేష్ గిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల ఆలస్యం జరగదు



**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీడీవో శ్రీనివాసులు**

**నర్వ జూలై 31 ( ప్రజా జ్యోతి )** ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి ఆలస్యం జరుగదు అని, ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు, గురువారం నర్వ మండల కేంద్రంలోని ఆయా వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎరుకలి ఆంజనేయులు, ఆరె గొల్ల సుశీలమ్మ ఇంటి నిర్మాణ పనుల కోసం ముగ్గులు వేసి నిర్మాణ పనులను ప్రారంభింపజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇందిర మైండ్లు మంజూరనే లబ్ధిదారులు ధైర్యంగా ముందుకు వచ్చి త్వరగా బేసిమెంటు లెవల్లో నిర్మాణ పనులు చేపడితే వెంటనే తమ ఖాతాల్లో లక్ష రూపాయల డబ్బులు జమయితాయని భరోసా ఇచ్చారు, ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు మంజూరనే లబ్ధిదారులు త్వరత్గదిలో పనులను ప్రారంభించక పోతే నెల రోజులు చూసి, మీ పేరును నిలిపివేసి ఇతరులకు ఇవ్వాల్సి వస్తుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప, గ్రామస్తులు గడ్డం నరసింహ, బోయపాటి నరసింహ పెద్దింటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి






యునైటెడ్ పూలే ఫ్రంట్ సమన్వయకర్త విజయేందర్ సాగర్

బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కొరకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 72 గంటల నిరాహార దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**కల్వకుర్తి, జులై 31 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని యునైటెడ్ పూలే ఫ్రంటు సమన్వయకర్త విజేందర్ సాగర్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ నందు బీసీ బిల్లుల సాకారం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టబోయే 72 గంటల నిరాహారదీక్షకు మద్దతుగా నాగర్ కర్నూల్ జిల్లా తెలంగాణ జాగృతి,యునైటెడ్ పూలే ఫ్రంట్ , నాగర్ కర్నూల్ జిల్లాలోని కల్వకుర్తి కొల్లాపూర్, అచ్చంపేట, లోని మేధావులు, కవులు ,బిసి సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీల రిజర్వేషన్లు ఉద్యోగంలో విద్యలో ఉపాధిలో రాజకీయంలో సాధించే వరకి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ఆగస్టు నెల నాలుగు ఐదు ఆరు తేదీలలో 72 గంటల పాటు కవితక్క చేసేటటువంటి నిరాహారదీక్షకు సంఘీభావంగా నాగర్ కర్నూల్ జిల్లా జాగృతి పూర్తి మద్దతును ప్రకటిస్తున్నాము. 72 గంటల పాటు నిరాహార దీక్షకు తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ పూర్తి మద్దతును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా విజయేందర్ సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ మరిచిందని బీసీలను మోసం చేసిందని ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపింది కేంద్రంలో ఉన్న బిజెపి సర్కారు మౌనం పాటిస్తూ బీసీలకు అన్యాయం చేసే విధంగా ఒకరిపై ఒకరు బురదల్లే ప్రయత్నం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీలను మోసం చేస్తున్నారని కవితక్క దీనికోసం నడుం బిగించి తన ప్రాణ త్యాగానికైనా సిద్ధమవుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యంగా నిరాహార దీక్ష హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టడం జరుగుతుందని ఈ దీక్షకు అన్ని కుల సంఘాల వారు మద్దతు కూడగట్టడం కోసం కల్వకుర్తికి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ జాగృతి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, తెలంగాణ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ,తెలంగాణ జాగృతి జిల్లా మహిళా కన్వీనర్ చిలుక మంజుల రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా ఉపాధ్యక్షురాలు మేకల మంజుల శ్రీనివాస్ నేత,జాగృతి జిల్లా నాయకురాలు సుశీల ఈశ్వరయ్య, అనిల్, శేఖర్ గౌడ్ శ్రీరాములు సాదిక్, పార్వతిసాగర్, అనీషా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# శతాబ్ది ఉత్సవాలకు ముఖ్య మంత్రి, గవర్నర్ లను బాదేపల్లి జడ్పీ హైస్కూల్ కు ఆహ్వానిస్తాం

శతాబ్ది కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఉత్సవాలకు నా అండదండలు ఉండనున్నాయి

నవంబర్ 28న జడ్చర్ల లో భారీ మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేస్తాం..

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుడ్ రెడ్డి

**జడ్చర్ల నియోజకవర్గం, జులై 31, (ప్రజా జ్యోతి** బీ బాదేపల్లి బాలుర ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవాయి లను ఆహ్వానించనున్నట్లు ఎమ్మెల్యే అనిరుడ్ రెడ్డి వెల్లడించారు. గురువారం క్యాంపు కార్యాలయంలో బాగేపల్లి హై స్కూల్ శతాబ్ది ఉత్సవాల కమిటీ తో ఆయన సమీక్ష జరిపారు సమీక్షలో నవంబర్ 27 28 29 తేదీల్లో నిర్వహించే మూడు రోజుల ఉత్సవాలను అట్టహాసంగా జరుపుకుందా మన్నారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి గవర్నర్లను ఆహ్వానిద్దామని అందుకు ఆగస్టు రెండో వారంలో వారిని కలుసుకుందామన్నారు. అదేవిధంగా నవంబర్ 28న మ్యూజికల్ నైట్ పెద్ద ఎత్తున నిర్వహిద్దామన్నారు ఉత్సవాలు నియోజకవర్గ చరిత్రలో నిలిచేట్లుగా జరుపుకుందామని వివరించారు. ఈ సందర్భంగా హైస్కూల్ కు కావలసిన మౌలిక సదుపాయాలపై ఉత్సవ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ఆయనకు వివరించారు. 1000 మందికి పైగా విద్యార్థులు పాఠశాలలో ఉన్నందున టాయిలెట్ కాంప్లెక్స్ బాలురు బాలికలకు వేరువేరుగా నిర్మించాల్సిన అవసరం ఉందని అదేవిధంగా డైనింగ్ హాల్, హైమాస్ట్ లైట్లు, 8 అదనపు గదుల నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అత్యవసరంగా టాయిలెట్ కాంప్లెక్స్ డైనింగ్ హాల్ నిర్మాణాల కోసం నిదుల కేటాయింపు కృషి చేస్తానని వెల్లడించారు. మిగిలిన వసతులకు సంబంధించి ముఖ్యమంత్రితో మంజూరు చేయించుకుందామని హామీ ఇచ్చారు.



సమావేశంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవిశంకర్, ఎంఈఓ మంజులాదేవి, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ది బాలకృష్ణ, సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, వెంకటేష్, టైటాస్, సత్యం, కంచుకోట ఆనంద్, శ్రీను సంతోష్ చారీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షులు రవిశంకర్, ఎంఈఓ మంజులాదేవి

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**ధన్వాడ జులై 31(ప్రజా జ్యోతి):** ధన్వాడ మండల పరిధిలోని గుణ్ముక్ల గ్రామానికి చెందిన కోనేరు చేన్నయ గౌడ్ (49) అనే రైతు ఇంటి పైన ట్యాంక్ లో నీరు నింపేందుకు వాటర్ మోటార్ ఆన్ చేస్తున్న సందర్భంలో కరెంట్ షాక్ వచ్చి అక్కడికి అక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. వృత్తి రీత్యా వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగించేవాడు. ఇద్దరు కుమారులు సంతానం భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ రాజశేఖర్ తెలిపారు.

## రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 31:** జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయ దర్శనం కోరకు అలంపూర్ కి వెళుతున్న సందర్భంలో ఎర్రవల్లి మండల చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి కి ఘన స్వాగతం పలికిన వారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప,వైస్ చైర్మన్ కుమార్,డైరెక్టర్ రుక్మానందరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, జోగుల రవి,హుస్సేన్, వెంకటేష్,తదితర మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వాగతం పలికారు.

## హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ , బేగంపేట్, రామంతాపూర్ ల యందు 1వ, తరగతిలో ( డే స్కాలర్) ప్రవేశముల కొరకు దరఖాస్తుచేసుకోవాలి

**మహబూబ్ నగర్ జులై 31** మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన బాల బాలికల నుండి 2025 – 26 విద్యా సం. నకు హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ , బేగంపేట్, రామంతాపూర్ ల యందు 1వ, తరగతిలో ( డే స్కాలర్) ప్రవేశముల కొరకు దరఖాస్తులు కోరుచున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి దరఖాస్తులను ఆగస్టు 8 లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, రూం నంబర్.123, మొదటి అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, పాలకొండ, మహబూబ్ నగర్ నందు పూర్తిచేసిన దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలిపారు. దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం లో ఉచితముగా పొందవచ్చని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 12 న లాటరీ పద్ధతి ద్వారా (6) గురిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి ఎంపికకు పంపనున్నట్లు తెలిపారు దరఖాస్తు చేయు బాలబాలికలు తేదీ.01.06.2018 నుండి 31.05.2019 మధ్య కాలంలో జన్మించిన వారు అర్హులని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో రూ. 1,50,000,పట్టణ ప్రాంతం వారికి 2 లక్షల రూ ల లోపు ఉండాలని తెలిపారు. కుల, నివాస, ఆదాయ, ధృవీకరణ పత్రములు తహసీల్దార్ / మీ సేవ ద్వారా పొందిన వాటిని జిరాక్సు ప్రతులను దరఖాస్తునకు జతపరచి సమర్పించాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు



**వనపర్తి ప్రతినిధి, జులై 31 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో అదన కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో వర్షాల కారణంగా ప్రజలకు సమస్యలు తలెత్తే పెద్దపెద్ద నాళాలు డ్రైనేజీలు గుర్తించాలని, వాటిని బాగు చేయించేందుకు ప్రణాళికలతో నివేదిక పంపాలని ఆదేశించారు. మరీ ముఖ్యంగా జనావాసాలకు ఇబ్బందులు కలిగించే పెద్ద పెద్ద డ్రైనేజీలకు సంబంధించిన జాబితా సిద్ధం చేసి బాగు చేయించే ప్రణాళికలు చేయాలన్నారు. ఆగస్టు నెలలో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అన్ని మున్సిపాలిటీలలో ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. వనపర్తి మున్సిపాలిటీలో మూడు ఎమర్జెన్సీ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. వర్షాల విషయంలో ఎప్పటికప్పుడు అత్యవసర సమయాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీలలో ఏవైనా రోడ్లు దెబ్బతిని ప్రమాదకరంగా ఉంటే ఆయా గుంతలను వేగంగా పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రజలకు సరఫరా చేసే తాగునీటిలో క్లోరిన్ లెవెల్స్ ఎప్పటికప్పుడు చెక్ చేయాలని సూచించారు. తాగునీటిని సరఫరా చేసే ట్యాంకులను కూడా క్లీనింగ్ చేయాలని సూచించారు. వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు చేపట్టి కాలనీలలో పరిశుభ్ర వాతావరణంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు సౌకర్యం కలిగించేలా ఉన్న ఓపెన్ ప్లాట్లకు సంబంధించి యజమానులు తమ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకునేలా వారికి తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక వీధి కుక్కలను కట్టడి చేసేందుకు చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులకు మాత్రమే అప్రూవల్ ఇవ్వాలని, అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినట్లు తెలిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ఇక మున్సిపాలిటీలలో ఫ్లెక్సీ లకు సంబంధించి విచ్చలవిడిగా కడుతున్నారని, వీటిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఫ్లెక్సీలు కట్టిన తర్వాత ఒకటి రెండు రోజుల్లో వాటిని తొలగించాలని సూచించారు. అనుమతి లేని ప్రదేశాలలో ప్రజలకు సౌకర్యం కలిగించే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై జరిమానా విధించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంపై ఫ్లెక్సీ దుకాణం యజమానులతో పాటు కట్టే వారికి కూడా సమావేశం నిర్వహించి తగు సూచనలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు వెంకటేశ్వర్లు, గణేష్, శశి ధర్, ఇతర మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పట్టదారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి

- రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలి..

రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్, సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు




**మహబూబ్ నగర్ జూలై 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు, పహానీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్ కుమార్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు లు ఆయా జిల్లా కలెక్టర్ లను ఆదేశించారు. మహబూబ్ నగర్ జిల్లా గండీఢ్ మండలం సాలార్ నగర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన (రీ-సర్వే) పై గురువారం రాష్ట్ర సిసిఎల్ఎ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), ఏనుగు నర్సింహ రెడ్డి ఆర్డీవో నవీన్,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి.కిషన్ రావు, గండీడ్ తహశీల్దార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. గండీడ్ మండలం సాలార్ నగర్ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ-సర్వే)కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు పహానీలోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజుల్లో రిపోర్ట్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ. సర్వే సిబ్బందికి ఫీల్డ్ వెళ్ళి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా చట్టం ప్రకారం నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించినా అధికారులదే పూర్తి బాధ్యత అని ఇందుకు బాధ్యతయుతంగా పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించినట్టు తెలిస్తే చర్యలు తప్పవని కమిషనర్ పేర్కొన్నారు.

## ఐజా లో ప్రైవేట్ స్కూల్స్ బస్సులపైన ప్రత్యేక తనిఖీలు జిల్లా ఆర్టిఏ అధికారులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 31:** గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఐజ మండల కేంద్రంలో శ్రీ కృష్ణవేణి స్కూల్ మరియు ఇతర స్కూల్ బస్సులు గత కొన్ని రోజుల క్రితం ప్రవేట్ స్కూల్ బస్సులో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతుండడంతో నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేయడం జరిగింది. ఆర్టీఏ అధికారులు.మళ్లీ గురువారం రోజున ప్రత్యేకంగా ప్రైవేటు స్కూల్ బస్సులపై తనిఖీలు చేయడం జరిగింది,స్కూల్ బస్సులు కండిషన్ లేకున్నా,ఫిట్నెస్ లేకుండా పర్మిషన్ లేకున్నా డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా రోడ్లపైకి అట్టి వాహనాలు వస్తే అలాగే స్కూల్ బస్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేదే లేదన్నారు గద్వాల జిల్లా ఆర్టిఏ అధికారులు. బస్సుల యొక్క ఫిట్నెస్,పర్మిషన్ డ్రైవర్లకు సంబంధించిన లైసెన్సులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఆర్టిఏ అధికారులు రాములు తెలిపారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి



**నాగర్ కర్నూల్ జులై 31 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామిని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం దర్శించుకున్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు కి అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీశైల మల్లన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద ఆశీర్వచనం ఇచ్చి, స్వామివారి తీర్థప్రసాదాలు మంత్రికి అందజేశారు. తాండ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీని ప్రారంభించిన మంత్రి జూపల్లి శ్రీశైల క్షేత్రంలోని "తాండ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీ" ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన కుర్మయ్యగారి శాంతమ్మ-నారాయణ రావు భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ... రాజకీయాలు, పదవులు శాశ్వతం కాదని, ఎవరు ఎక్కడ ఉన్నా... సమాజహితం కోసం పాటుపడాలని అన్నారు. కార్యవర్గ సభ్యులు ఒక కుటుంబంగా శ్రీశైలంలో వసతి గృహం నిర్మించుకోవడం సంతోషకరం, అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన పులువురు ప్రజాప్రతినిధులు , ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ప్రెసిడెంట్ క్రిష్ణమనేని పాపారావు, వైస్ ప్రెసిడెంట్ తాండ్ర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం.. బాలింత మృతి

తల్లి మృతి ప్రాణాలతో ఉన్న శిశువు

**అచ్చంపేట జూలై 31 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఎంఎంఆర్ ఆస్పత్రిలో బుధవారం ప్రసవం కోసం వచ్చిన శ్రావణి వైద్యుల నిర్లక్ష్యం ధోరణి వల్ల బాలింత మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బంధువుల వివరాల మేరకు ఇలా ఉన్నాయి అచ్చంపేట నియోజకవర్గ ఉప్పునుంతల మండల అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన శ్రావణి కానుపు నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే గా అక్కడ వైద్యులు ప్రసవానికి ఇంకా పది రోజులు సమయం ఉందని సూచించగా.. ఎం ఎం ఆర్ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం అక్కడ వెళ్లగా.. అవసరం లేకున్నా కూడా సిజరిన్ ఆపరేషన్ చేసి బాలింత మృతికి కారకులయ్యారని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరోపించారు. ఇదిలా ఉండగా సీజరియన్ నేపథ్యంలో అధిక రక్తస్రావం అవడం ద్వారా ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు హుటాహుటిన హైదరాబాద్కు రెఫర్ చేశారని చికిత్స పొందుతూ బాలింత శ్రావణి మృతి చెందడం జరిగిందని ఆవేదన వ్యక్తం పరిచారు.





**ఎంఎంఆర్ఆస్పత్రి ముందర కుటుంబ సభ్యుల ఆందోళన**

మృతి చెందిన దేహాన్ని తీసుకొని వచ్చి ఎంఎంఆర్ ఆసుపత్రి ముందర కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు. ఆస్పత్రి వైద్యులు రావాలని డిమాండ్ చేస్తూ ఆసుపత్రి ముందర భీష్మించుకుని కూర్చున్నారు.

**డాక్టర్ రామకృష్ణ పై కఠిన చర్యలు తీసుకోవాలి**

ఈ ఘటనపై ప్రభుత్వ ఆసుపత్రిలో డిసిహెచ్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రామకృష్ణ అచ్చంపేట పట్టణంలో ప్రవేట్ ఆసుపత్రి నెలకొల్పుకొని ఇష్టాను రీతిగా వైద్యం నిర్వహిస్తూ. ప్రజల ప్రాణాలు హరిస్తున్నారని పట్టణ ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులు ఆస్పత్రి అనుమతులు రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర జిల్లా స్థాయి వైద్య ఆరోగ్య కౌన్సిల్ సభ్యులు పర్యవేక్షిస్తూ నివారించాలని కోరారు.

**పోలీసుల రంగప్రవేశంతో శాంతించిన గ్రామస్తులు బంధువులు**

ఆస్పత్రి ముందర ఆందోళన చేపడుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న అచ్చంపేట ఎస్సై భాస్కర్ బలుమూరు ఎస్సై లింగాల ఎస్సై సిబ్బందితో సంఘటన జరిగిన ఆస్పత్రి ముందర చేరుకొని, గ్రామస్తులు కుటుంబ సభ్యులతో మాట్లాడి అన్ని విధాల న్యాయం చేసే విధంగా వైద్యులతో మాట్లాడుతాం అన్న సందర్భంతో కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు. ఈ సంఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఉద్యమ నేత కామ్రేడ్ లింగన్నకు విప్లవ జోహార్లు

లింగన్న ఆశయాలకై పోరాడుదాం

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 31:**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు ప్రతిఘటన ఉద్యమ నాయకుడు కామ్రేడ్ లింగన్న ఆశయాల సాధనలో మేమంతాప్రయాణించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గద్వాల్ జిల్లా నాయకుడు జమ్మిచేడు కార్తీక్ ఆధ్వర్యంలో కామ్రేడ్ లింగన్న 6వ వర్ధంతి సభ గద్వాల్ జిల్లా కేంద్రంలో కామ్రేడ్ లింగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ మార్క్సిజం లేనిజం ఆలోచన విధానంతో ఆదివాసీల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించి భూమిలేని పేదలకు భూమి పంచి ఎన్నో గ్రామాలని నిర్మించి పోడు భూముల పట్టాల కోసం పోరాటం నిర్వహించి విజయం సాధించడంలో కామ్రేడ్ లింగన్న పాత్ర మరువలేనిది.లింగన్న కటిక చీకటిలో బ్రతుకుతున్న ఆదివాసి గ్రామాలకు విద్యుత్తు విద్యా రోడ్డు రవాణా సౌకర్యాల కోసం పోరాటాలు నిర్వహించాడు. తినడానికి తిండి ఉండటానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట లేకుండా నివసిస్తున్న ఆదివాసీల బ్రతుకులలో మార్పులు తీసుకురావాలని పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడాడు లింగన్న మరణించి ఆరు సంవత్సరాల అవుతున్న ఇంకా ప్రతిఘటన పోరాట రూపంలో మాముందే ఉన్నాడు అనే ఆశయంతో మేమంతా ముందు కొనసాగుతున్నా.ఈ కార్యక్రమంలోహాలింపాష, దానయ్య, గంజిపేట కోళ్ల అంజి,బీరెల్లినాగరాజు కురుమన్న ఆంజనేయులు, నాగన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్

**అచ్చంపేట జూలై 31 ప్రజా జ్యోతి** ప్రతి ఉద్యోగికి జీవితంలో పదవి విరమణ తప్పదని నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ అన్నారు. గురువారం అచ్చంపేట గ్రంథాలయ శాఖ అధికారి మంగళగిరి శంకర్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ హాజరై, పదవి విరమణ పొందిన శంకర్ జి దంపతులకు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ జి 20 రూపాయల నెల జీతంతో ప్రారంభమైన గ్రంథాలయ అధికారి శంకర్ జి ప్రస్థానం నేడు మూడు గ్రంథాలయాలకు ఇన్చార్జ్ అధికారిగా పనిచేస్తూ, ఉద్యోగ పదవి విరమణ పొందడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ 40 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో ఎలాంటి అరమరికలు లేకుండా పని చేశారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అదేవిధంగా సమాజంలో పుస్తకాల సాహసం చేస్తే జ్ఞానవంతులు అవుతారని చైర్మన్ పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తారని గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ స్పష్టం చేశారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన లైబ్రరీ శంకర్ జి దంపతులకు మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు ఘనంగా సత్కరించారు. సన్మాన కార్యక్రమంలో కమిషనర్ డి మురళి జిల్లా




గ్రంథాలయ సెక్రెటరీ ఎస్ శ్యాముందర్ ఓబీసీ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు మండి బాలాజీ, జడ్పర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రంథాలయ అధికారి వాడకట్టు విద్యాసాగర్, రిటైర్డ్ హెల్త్ అధికారి కన్నోజు అశోక్ ప్రసాద్, రిటైర్డ్ ఉపాధ్యాయులు సింగోటం, రామస్వామి, పూల శ్రీనివాసులు, మల్లయ్య, కొండూరు శేఖర్, ఆరెకటిక సంఘం తాలూకా అధ్యక్షుడు లింగాకారి బాలాజీ, లక్ష్మణ్ జి, మంగళగిరి ఉన్నాజి, అంజనీ మాత సేవా సమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునీత భాయ్, దుర్గ భవాని, మహిళా సంఘం అధ్యక్షులు మండికారి లక్ష్మీబాయి, పద్మశాలి సంఘం నాయకులు శకుంతల హేమలత ,కృష్ణవేణి, సంగీతా భాయి, బాలమణి, గ్రంథాలయ అధికారులు తదితరులు ఉన్నారు

## నేతన్న భరోసా మరియు నేతన్న భద్రత (భీమా) పథకములకు దరఖాస్తు చేసుకోవాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై31:నారాయణపేట జిల్లాలోని చేనేత కార్మికులకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కొరకు నేతన్న భరోసా మరియు నేతన్న భద్రత పథకములను ప్రవేశపెట్టడం జరిగినది. నేతన్న పోధుపు లో నమోదైన చేనేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులందరూ కూడా నేతన్న భరోసా మరియు నేతన్న భద్రత (భీమా) పథకములలో నమోదు కొరకు దరఖాస్తులను మా కార్యాలయములో సమర్పించగలరు. నేతన్న భరోసా పథకములో నమోదైన చేనేత కార్మికులకు సంవత్సరంనకు రూ. 18,000/- మరియు అనుబంధ కార్మికులకు రూ. 6000/- ప్రభుత్వం ద్వారా కావున, నారాయణపేట జిల్లాలోని చేనేత కార్మికులు మరియు అనుబంధ కార్మికులందరూ త్వరగా దరఖాస్తులను మా కార్యాలయంలో సమర్పించగలరు.గత సంవత్సరం నేతన్న భీమా పథకములో నమోదైన చేనేత కార్మికులు దరఖాస్తులను సమర్పించవలసిన అవసరం లేదు. ఇంకనూ సమాచారం మరియు దరఖాస్తుల కొరకు మా కార్యాలయంను సంప్రదించగలరు.దరఖాస్తులను స్వీకరించుటకు చివరి తేది ఆగస్టు5. 2025.

## పూరి గుడిసెలో ఉన్న నాకు.. ఇందిరమ్మ ఇల్లు ఇవ్వరా..?



**చిన్నంబావి,జులై 31 (ప్రజాజ్యోతి)** పాలిథిన్ కవర్లతో వేసుకున్న పూరి గుడిసెలో ఉంటున్నప్పటికీ ఇతనికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదు. అందుకు కారణం బిజెపి పార్టీలో కార్యకర్తగా ఉన్నాడని ఉద్దేశంతో. చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన వడ్డేమాన్ నరసింహ (కమిషనర్) తన కుటుంబ పోషణ కోసం కళాకారుల వృత్తిలో జీవనం సాగిస్తున్నాడు. వడ్డేమాన్ నరసింహ తనకున్న స్థలంలో 5 సంవత్సరాల క్రితం పూరి గుడిసె వేసుకున్నాడు. అందులోనే భార్యాపిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. వడ్డేమాన్ నరసింహ కు పిల్లలు పెరిగి పెద్దవాళ్ళు కావడంతో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఇల్లు మంజూరు అయితే కట్టుకుందామనుకున్నా వడ్డేమాన్ నరసింహ ఆశలు అడియాశలు అయ్యాయి. 5 సంవత్సరాల నుంచి నరసింహ పూరి గుడిసెలో భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల నరసింహ ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ అతనికి నిరాశ ఎదురైంది. ఇండ్లు ఉన్నవారికే కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు కానీ పూరి గుడిసెలో ఉన్న తనకు మాత్రం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# పారిశుధ్యం పై దృష్టి సారించాలి:

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

??మిడ్జిల్ మండలం లో పర్యటించిన జిల్లా కలెక్టర్

??కె.జి.బి. వి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, తహశీల్దార్ కార్యాలయం ,పి.హెచ్.సి ల ను తనిఖీ చేసిన కలెక్టర్



**మహబూబ్ నగర్ జూలై 31 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మిడ్జిల్ మండలంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం విస్తృతంగా పర్యటించారు. మండలం లో కె.జి.బి. వి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం, తహశీల్దార్ కార్యాలయం ,పి.హెచ్.సి ల ను కలెక్టర్ తనిఖీ చేశారు. మిడ్జిల్ గ్రామంలో పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని, గ్రామంలో ఓపెన్ ప్లాట్ లలో చెత్త, డ్రైన్ లు పరిశుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శి ని కలెక్టర్ ఆదేశించారు. గ్రామం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామస్థులకు పారిశుధ్యం, పరిశుభ్రత పై అవగాహన కలిగించాలని సూచించారు

**కె.జి.బి.వి.తనిఖీ చేసిన కలెక్టర్ డ్రైనేజీ పైపులైన్,అదనపు తరగతి గదులకు ప్రతిపాదనలు సమర్పించాలి**

కె.జి.బి.వి సందర్శించారు.కె.జి.బి.వి.లో డ్రెయినేజి నీరు పోయేందుకు వీలు లేక అక్కడే నిలిచి ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. వృర్థ పు నీరు గ్రామ నక్షా బాట సర్వే ద్వారా గుర్తించి పైపు లైను వేయుటకు ప్రతిపాదనలు రూపొందించి పంపాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కె.జి.బి.వి ఇంటర్మీడియట్ కు అఫ్ గ్రేడ్ అయినందున పైన అదనపు తరగతి గదులు, డార్మిటరీ నిర్మాణం చేయుటకు అంచనాలతో ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. కె.జి.బి.వి కాంపౌండ్ లో లైటింగ్ ఏర్పాటు చేయమని ఆదేశించినప్పటికి ఎందుకు ఏర్పాటు చేయలేదని కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వండిన మధ్యాహ్నం భోజనం కలెక్టర్ పరిశీలించారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పరిశీలించిన కలెక్టర్**

మిడ్జిల్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. గ్రామంలో40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 11 ఇండ్లకు సంబంధించి బేస్మెంట్ వరకు పూర్తి అయినట్లు వివరించారు. బేస్మెంట్ వరకు పూర్తి అయిన 9 ఇండ్లకు బిల్లులు వచ్చినట్లు తెలిపారు. 21 ఇండ్లు మార్కింగ్ చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చేపట్టిన నాణ్యత గురించి హౌసింగ్ పిడి భాస్కర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతతో పాటు నిత్యం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తిచేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ గృహ లబ్ధిదారుడు ఆరిఫ్ తో మాట్లాడారు. ఇల్లు కట్టడానికి దశలవారీగా డబ్బులు వచ్చాయా బేస్మెంట్ వరకు పూర్తి చేసినట్లు, ఇంకా డబ్బులు రాలేదు అని చెప్పారు. మేస్త్రీలకు ఎంత డబ్బులు ఇస్తున్నారు కలెక్టర్ అడిగారు. 3 లక్షల 50 వేల వరకు ఇస్తున్నట్లు లబ్ధిదారులు చెప్పారు. అంత డబ్బులు ఎందుకు ఇస్తున్నారు? మండల స్థాయిలో ధరల కమిటీ మేస్త్రీ లతో మాట్లాడి తక్కువ ఖర్చుతో నిర్మించేలా ధరలు నియంత్రణ చేయాలని ఎం.పి.డి. ఓ ను ఆదేశించారు.

**తహశీల్దార్ కార్యాలయం,పి.హెచ్. సి.తనిఖీ చేసిన కలెక్టర్**

తహశీల్దార్ కార్యాలయం ను తనిఖీ చేశారు తహ సిల్దార్ కార్యాలయం ఆవరణ పరిశీలించి చెత్త చెదారం గమనించి వెంటనే క్లీన్ చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ కార్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయాలని, వెంటనే ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. మండలంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపి.నమోదు గురించి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఓపి 82 మంది నమోదు అయ్యారని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ఆసుపత్రిలో వార్డులు, ల్యాబ్ తిరిగి పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవ అందించాలని కలెక్టర్ ఆదేశించారు సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, అంటు వ్యాధులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అక్కడ ఉన్న లేబర్ రూమ్ పరిశీలించి అక్కడ ఉన్న సిబ్బంది గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గదులు, పరిసరాలు శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్,పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస రెడ్డి ,తహశీల్దార్ పులి రాజు, ఎం.పి.డి.ఓ గీతాంజలి తదితరులు ఉన్నారు.

## హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ ,లో 1వ,తరగతిలో (డేస్కాలర్) ప్రవేశముల కొరకు దరఖాస్తుచేసుకోవాలి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై31:**నారాయణపేట జిల్లాకు చెందిన అర్హులైన గిరిజన బాల బాలికల నుండి 2025-26 విద్యా సం.నకు హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్,బేగంపేట్ మరియు రామంతాపూర్ యందు 1వ తరగతిలో ( డే స్కాలర్) ప్రవేశముల కొరకు దరఖాస్తులు కో రబడుచున్నవనీ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి తెలిపారు.ఇట్టి దరఖాస్తులను తేది.08.08.2025 లోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం రూము నంబర్.123,మొదటి అంతస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయముల సముదాయము పాలకొండ, మహబూబ్ నగర్ నందు పూర్తిచేసిన దరఖాస్తులను సమర్పించవలయును మరియు తేది.01.08.2025 నుండి దరఖాస్తులను ఉచితముగా పొందవచ్చునని కె. జనార్ధన్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి,మహబూబ్ నగర్ మరియు నారాయణ పేట జిల్లాల ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయిలో వచ్చిన దరఖాస్తులను తేది.13.08.2025 నాడు లాటరీ పద్ధతి ద్వారా (6) గురుని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి ఎంపికకు పంపబడును.దరఖాస్తు చేసుకొను బాలబాలికలు తేది.01.06.2018 నుండి 31.05.2019 మధ్య కాలంలో జన్మించిన వారు అర్హులు మరియు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000 గ్రామీణ ప్రాంతం మరియు 2,00,000 పట్టణ ప్రాంతం వారికి ఉండవలెను. కుల, నివాస, ఆదాయ, ధృవీకరణ పత్రములు తహసీల్దార్ / మీ సేవ ద్వారా పొందిన వాటిని జిరాక్సు ప్రతులను దరఖాస్తునకు జతపరచి సమర్పించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల మహిళా సమైక్య ఏపిఎం బదిలీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూలై31:**మద్దూరు మండల కేంద్రంలో మహిళా సమాఖ్య ఏపిఎం నారాయణ గురువారం రోజు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా మండల మహిళా సమాఖ్య సంఘం అధికారులు,వివఏ లు ఏపీఎంకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎం నారాయణ మాట్లాడుతూ మద్దూరు నుండి బదిలీ కావడం చాలా బాధాకరమని మాట్లాడుతూ ఈ మహిళ సమాఖ్య సంఘాల అభివృద్ధి కోసం సహకరించిన వివిధ శాఖ అధికారులకు,గ్రామ సంఘ నాయకులకు, మరియు సంఘాల మహిళలకు, మండల వివిధ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.మద్దూరు మండల కేంద్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధికారులు మరియు వివోఏలు,గ్రామ సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం



ప్రజా భద్రత పోలీస్ ల బాధ్యత

డి.ఎస్.పి వెంకటేశ్వర్లు

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి జూలై 31:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా భద్రత పోలీస్ బాధ్యత కార్యక్రమాన్ని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం నాడు జిల్లా ఎస్పీ డి. జానకి ఆదేశాల మేరకు 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి వెంకటేశ్వర్లు హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థినులతో మమేకమై చట్టాల భద్రత బాధ్యతలపై సుదీర్ఘంగా విద్యార్థులకు ఆయన తెలిపారు. పోలీస్ ల ఉనికి మీ భద్రత కోసం చట్టబద్ధంగా జీవించేవారికి భయం అవసరం లేదు అన్నారు. అన్ని వర్గాల ప్రజలు విభేదాల మధ్య గొడవలు పడకుండా సమాజాభివృద్ధికి సాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు.రౌడీషీటర్లు సస్పెక్ట్ షీటర్లు జీవితాంతం పోలీస్ రికార్డుల్లో మచ్చగానే మిగులుతాయి అన్నారు.ఎన్నికల సమయంలో గందరగోళానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొని బైండోవర్ చేస్తామన్నారు కేసుల్లో ఇరుక్కుంటే ఉద్యోగాలు విదేశీ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది మహిళల పట్ల గౌరవం తప్పనిసరి వేధింపులపై కఠిన శిక్షలు ఉంటాయి చదువుకునే వయసులో ప్రేమలు మోహాలకు లోనవకుండా భవిష్యత్తుపై దృష్టి సారించాలన్నారు షీ టీమ్ బాధితులకి కొండంత అండగా ఉంటుంది ఎవరైనా వేధింపులకు గురైతే సమాచారం ఇవ్వండి సైబర్ మోసాలు డ్రగ్స్, మద్యం పేకాట వంటి వలలకు లొంగవద్దు ఇవి జీవితాన్ని నాశనం చేస్తాయి.రోడ్డు భద్రత పాటించాలి మద్యం సేవించి వాహనాలు నడపరాదు ప్రభుత్వ పథకాల దుర్వినియోగం నేరమే అక్రమ రేషన్ వ్యాపారాలు చేస్తే చర్యలు తీసుకుంటాం అన్నారు.జిల్లా ఎస్పీ డి. జానకి సంకల్పం మేరకు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ శాంతి భద్రతలకు పాలకులవ్వాలి ప్రజలతో పోలీస్ లు నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ ఏజాజుద్దీన్ కళాశాల ప్రిన్సిపల్ కౌసర్ జహాన్. ఎఎస్ఐలు సాయి నిర్మల. పోశెట్టి. పోలీస్ సిబ్బంది కళాశాల అధ్యాపకులు విద్యార్థులు.సురక్ష కళాబృందం. .షీటీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్త వెంచర్లలో నిబంధనలకు అనుగుణంగా మౌలిక ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, జులై 31 (ప్రజా జ్యోతి):** కొత్తగా చేసే వెంచర్లు నిబంధనలకు అనుగుణంగా ఉండి అన్ని మౌలిక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన చాంబర్లో లే అవుట్ కమిటీ సమావేశం నిర్వహించారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసపురం వద్ద సర్వే నెంబర్ 62/2 లో కొత్తగా ఏర్పాటు చేయనున్న వెంచర్ లేఅవుట్ డ్రాఫ్ట్ ఆమోదం కోసం కమిటీలో పరిశీలించారు. గూగుల్ మ్యాప్ ద్వారా లేఅవుట్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ భూమి పట్టా ఎవరి పేరున ఉంది, ఎవరు కొనుగోలు చేశారు అందుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఇరిగేషన్ కాలువ, నాలా వంటి సమస్యల పై అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని అధికారులు తెలపడంతో వెంచర్ కు డ్రాఫ్ట్ ఆమోదం తెలిపారు. వెంచర్ పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని, నిబంధనల ప్రకారం రోడ్లు ఏర్పాటు చేసి రోడ్డు



స్థలం,10 శాతం స్థలం ప్రభుత్వానికి రిజిష్టర్ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, డెవలపర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికలలో బిజెపికి మద్దతునివ్వాలి

- మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి

**వనపర్తి టౌన్, జులై 31 (ప్రజా జ్యోతి):** బిజెపి వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వార్డు పర్యటనలో భాగంగా ఐదో వార్డు వశ్యా నాయక్, ముందరి తండాలో బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సమస్యలపై వార్డు పర్యటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలతో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజలకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు క్రిమి కీటకాలతో సీజనల్ వ్యాధితో బాధపడుతున్నారని, సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో రవాణా వ్యవస్థ దుర్భరంగా ఉందని మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సరైన రోడ్డు వ్యవస్థను బాగు చేసి ప్రజలను ఇబ్బందుల నుండి కాపాడాలని పేర్కొన్నారు. తండాలోని పలు కుటుంబాలు రేకుల పెంకుల ఇంటిలో నివసిస్తున్నారని ఇందిరమ్మ ఇళ్లకు అర్హులైన వారికి ఇల్లు అందడం లేదని, ప్రమాదంలో రెండు కాళ్ళను కోల్పోయి ఆరేళ్లుగా పూర్తిగా అంగవైకల్యం చెందిన వారికి పింఛన్ రావడం లేదని, ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వారికి అండగా ఉంటూ మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని ఫోన్ ద్వారా అధికారులకు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒక్క హామీ కూడా అమలు చేయక పూర్తిగా వైఫల్యం చెందారని



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తండాలకు ప్రత్యేక నిధులతో తండాల అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో వార్డు ప్రజలంతా బిజెపికి మద్దతుగా ఉండి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తండాను అభివృద్ధి చేసుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సీతారాములు జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగం సురేందర్ పట్టణ ప్రధాన కార్యదర్శి సూగురు రాములు, నవీన్ కుమార్, రాయన్న సాగర్, యువమోర్చా పట్టణ అధ్యక్షులు రాజు,ఉందే కోటి అంజి, శ్రీకాంత్, చందు వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటిక్యాల పి హెచ్ సి హాస్పటల్ ను తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ సిద్ధప్ప

## గవర్నమెంట్లోనే డెలివరీ కేసులను పెంచాలి

## గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయాలి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 31:** అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండల కేంద్రంలో ఉన్నటువంటి పీహెచ్ సి హాస్పటల్ ను తనిఖీ చేసిన గద్వాల జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ సిద్దప్ప అనంతరం డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఎప్పుడైతే హాస్పిటల్లో మొదటి నుంచిచూపించుకుంటున్నారో అటు విషయములో చాలా జాగ్రత్తగా పరీక్షించి వారికి మరుగైన వైద్యం అందించి అదే విధంగా ఈ హాస్పిటల్ లోనే డెలివరీ కేసులను పెంచాలి. డెలివరీ అయిన వారిని 42 రోజుల వరకు ఇక్కడే పరీక్షించాలి గర్భిణీ స్త్రీలకు ఇతర పేషెంట్లకు హాస్పటల్ కి వస్తున్న ప్రతి ఒక్కరికి ఆరోగ్య జాగ్రత్తలు పాటించే విధంగా వారికి తెలియజేయాలని డాక్టర్ రాధిక కి వైద్య సిబ్బందికి తెలిపిన డిఎంహెచ్ ఓ ఏఎన్ఎంలకు ప్రతి నెల మీటింగ్ కచ్చితంగా ఏర్పాటు



చేయాలి మరియు ప్రతి ఒక్కరు కూడా సరైనటువంటి సమయానికి వచ్చి రోగులకు వైద్యం అందించాలి అని తెలిపారు. అనంతరం లేబర్ రూమ్,ఫార్మసీ ని రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది.

# బాల బాలికలను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం

బాలసభలో ఎంపీడీవో శ్రీనివాసులు



**నర్వ జూలై31( ప్రజాజ్యోతి** బాల బాలికలను విద్యావంతులను చేయడమే మన లక్ష్యం అని నారాయణపేట జిల్లా నర్వ మండల ప్రత్యేక అధికారి ఎంపిడిఓ శ్రీనివాసులు తెలిపారు, గురువారం నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బాలసభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మండలంలోని గ్రామాల్లో 8 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికలను, గ్రామాలలోని విద్యావంతులు గుర్తించి వారి తల్లిదండ్రులతో అవగాహన కల్పించి వారిని బడికి పంపాలని అన్నారు, నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చి దిద్దాలంటే వారు విద్యావంతులుగా ఎదగాలని తెలిపారు, ఈ సందర్భంగా నిర్వహించిన బాలల సభ నిర్వహించడం జరిగింది, ఎజెండా అంశాలు 1. బాల్య వివాహాలు 2.పిల్లలు బడి మానేయటకు కారణాలు 3. మాదకద్రవ్యాలపై బాల బాలికలు చర్చ జరిపారు, బాలల సభ అధ్యక్షురాలు లిఖిత మినిట్స్ రికార్డు చేసి సంబంధిత శాఖలకు సమాచారం ఇవ్వడం జరిగింది విద్యా, వైద్యం రక్షణ స్వచ్ఛత సమాచారం సంస్కృతి క్రీడలు లాంటి ఏడు శాఖల అధికారుల అయిన విద్యపై మండల విద్యాశాఖ అధికారి అవగాహన కల్పించారు రక్షణ గురించి ఎస్సై రమేష్ కుమార్ మాట్లాడతావు గాని కల్పించారు స్వచ్ఛత గురించి పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి ఆరోగ్యం గురించి సి హెచ్ ఓ రాము, తదితరులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆశ కార్యకర్తలు స్వప్న అరుణ నశ ముక్త్ భరత్ లక్ష్మి కాంతులు తో అవగాహన కల్పించడం జరిగిందిద

# వెల్దండ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన డీఈవో రమేష్ కుమార్...



**వెల్దండ (ప్రజా జ్యోతి) జూలై 31:** వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ ను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బాలికల వసతిగృహాన్ని తనిఖీ చేసి వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని సూచించారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్ లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని, ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, డిఇఓ రమేష్ కుమార్ ఆదేశించారు. ఇంటర్ సబ్జెక్టుల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే అందుకు బాధ్యులైన సబ్జెక్టు ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ నిలుపుదలతో పాటు చర్యలు ఉంటాయన్నారు. అనంతరం కొట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రాథమిక తరగతులకు బోధించే ఉపాధ్యాయులు తరగతి వారి అభ్యాసనపై దృష్టి సారించాలని సూచనలు చేశారు. ఇందులో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. డీఈఓ వెంట మండల విద్యాధికారి చంద్రుడు నాయక్, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేదాకా ఆందోళన

**ఉన్నోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తరా?**

**ఉధృతమవుతున్న ఆందోళనలు**



**చిన్నంబావి,జులై 31 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామంలో అసలైన పేదవాళ్లను గాలికి వదిలేసి.. ఇందిరమ్మ ఇండ్లు కొరకు గురువారం రెండవ రోజు పలువురు ఆందోళనలు చేపట్టారు. ఎస్సీ, కాలనీ ప్రధాన రహదారిపై, గ్రామస్థులు ధర్నాకు దిగారు. బీఎస్పీ నాయకులు ముని స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసంచారం ఉన్నచోట ఇందిరమ్మ ఇండ్లు యొక్క లిస్టును బయటపెట్టాలని ఇవి ఏవి కూడా నిబంధనను ఉల్లంఘించి ఉన్నాయని అన్నారు ఇందిరమ్మ ఇండ్లు విషయంలో చాలా మోసాలు జరుగుతున్నాయి కుట్రలు జరుగుతున్నాయి కుతంత్రాలు జరుగుతున్నాయి పూరి గుడిసెలు ఉన్నటువంటి లబ్ధిదారులను వదిలిపెట్టి అసలు ఇండ్లు లేని వాళ్లను వదిలిపెట్టి భూములు ఉన్నటువంటి వ్యక్తులకు హైదరాబాదులో గాని అక్కడక్కడ ఇల్లు ఉన్నవారికి మహబూబ్ నగర్ లో వనపర్తి లో అక్కడక్కడ ఉన్నవారికి ఏదో విధంగా ఇల్లు ఉన్న వ్యక్తికి మూడు ఎకరాల భూమి వచ్చిన వ్యక్తులకు ఇల్లు ఇవ్వడం అంటే ఎంత దుర్మార్గమైన విషయం ఒకసారి ఆలోచన చేయాలి దీనికి పంచాయతీ కార్యదర్శి సమాధానం చెప్పాలి ఎందుకంటే ఇప్పుడు సర్పంచ్ వ్యవస్థ లేదు కాబట్టి సర్పంచ్ లేరు కాబట్టి పూర్తి బాధ్యత ఈ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉంటుంది కాబట్టి పంచాయతీ కార్యదర్శి గారు మళ్లీ మళ్లీ విజ్ఞప్తి చేస్తున్నాము అయ్యా పంచాయతీ కార్యదర్శి గారు మీరు ఏదైతే ఫోటోలు దింపుతున్నారో ఆ లిస్టు నే బైర్గత పరిస్థితినే ప్రజలే నిజమైన లబ్ధిదారులేనా కాదా అనే ప్రజలే చెప్తారు ఆ లిస్టులో ఉన్నటువంటి నిజమైన లబ్ధిదారులేనా నిజంగా వాళ్లకు ఇండ్లు లేవా అనటువంటివి ప్రజలే చెప్తారు కాబట్టి మాకు న్యాయం జరగాలి నిజమైనటువంటి లబ్ధిదారులం ఉన్నాము పూరి గుడిసెలో ఉండి లేక ఇండ్ల లేకుండా ఉన్నటువంటి వాళ్ళము వారికి న్యాయం జరిగే వరకు ఈ యొక్క నిరసన కార్యక్రమం నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది ఈ పోరాటం ఆగదు ప్రజల యొక్క చైతన్యాన్ని తీసుకొచ్చి పెద్ద ఎత్తున మా ప్రణాళికను ప్రకటిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో గ్రామస్తుల తదితరులున్నారు

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-వైద్యాధికారిని డాక్టర్ సృజన**

**నాగర్ కర్నూల్ : జులై 31 ప్రజా జ్యోతి** సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని,హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారిణి డాక్టర్. సృజన అన్నారు.గురువారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో హాస్టల్వెల్ఫేర్ ఆఫీసర్ తరంగిణి ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి విద్యార్దులకు మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మట్లాడుతూ డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాదుల బారిన పడకుండా విద్యార్దులు హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించకుంటే అనారోగ్యం బారిన పడతారని అన్నారు.ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు.కార్యక్రమంలో



ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహం ప్రత్యేక అధిధికారి ఎం.ఈ.ఓ ,స్కర్రెడ్డి,డా.సాయిశ్రీ,ఎ.ఎన్.ఎం కవిత, ఆశావర్కర్లు మానస,కమరున్నీసా పాల్గొన్నారు.

# వెల్దండ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన డీఈవో రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ (టౌన్) జులై 31 ప్రజా జ్యోతి** వెల్దండ మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ పాఠశాలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్బంగా పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాలను,మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీసి,విద్యార్థులకు మెరుగైన భోజనాన్ని అందించాలని సూచించారు.గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో మోడల్ స్కూల్ లో ఉత్తీర్ణత శాతం తక్కువగాఉందని ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 100 % ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని, ఇంటర్ సబ్జెక్టుల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే అందుకు బాధ్యులైన సబ్జెక్టు ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ నిలుపుదల చేయడంతో పాటు చర్యలు ఉంటాయన్నారు.అనంతరం కోట్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని ఆయన తనిఖీ చేసిసారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రాథమిక తరగతులకు బోధించే




ఉపాధ్యాయులు తరగతి వారి అభ్యాసనపై దృష్టి సారించాలని అన్నారు. అంతకుముందు పెద్దాపూర్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలి పదవీ విరమణ కార్యక్రమానికి హాజరయ్యారు .డీఈఓ వెంట ఎమ్ఈఓ చంద్రుడు నాయక్,జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఉన్నారు.

## పలు వివాహ వేడుకలలో పాల్గొన్న చిన్నంబావి మండలం మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్



**చిన్నంబావి,జులై 31 (ప్రజా జ్యోతి)** పసుపుల రంజిత్ కుమార్. చిన్నంబావి మాజీ సర్పంచ్ మరియు పెద్ద దగడ మాజీ సర్పంచ్ సురేందర్ సింగ్ పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. చిన్నంబావి పెద్ద దగడ మరియు బెక్కెం గ్రామంలో వివాహ వేడుకలోని పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు, కొల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కాటం. నారాయణ మాజీ ఉపసర్పంచ్ కె.మునిస్వామి మరియువై. స్వామి. కే. రామకృష్ణ. వెంకటయ్య. కృష్ణ. వెంకటస్వామి. స్థానికులు ఉన్నారు.

## అలంపూర్ బాల బ్రహ్మేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి వాకిటి శ్రీహరి లలిత దంపతులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 31:** గురువారం అలంపూర్ నియోజకవర్గంలోని జోగులాంబ దేవాలయాన్ని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కుటుంబ సమేతంగా దర్శించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య అలంపూర్ దేవాలయ కమిటీ సభ్యులు మరియు కిసాన్ సెల్ అధ్యక్షుడు,మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, గ్రంథాలయ, మండల అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

వైద్యాధికారినీ డాక్టర్ సృజన



**నాగర్ కర్నూల్ జులై 31 (ప్రజా జ్యోతి (ప్రతినిధి)** సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పెద్దముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారిణి డా.సృజన అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహంలో హాస్టల్వెల్ఫేర్ ఆఫీసర్ తరంగిణి ఆద్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి విద్యార్దులకు మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాదుల బారిన పడకుండా విద్యార్దులు హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించకుంటే అనారోగ్యం బారిన పడతారని అన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం స్పెషల్ ఆఫీసర్ ఎంఈఓ భాస్కర్‌రెడ్డి, డా.సాయిశ్రీ, ఎఎన్ఎం కవిత, ఆశావర్కర్లు మానస, కమరున్నీస పాల్గొన్నారు.